RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 03 సంచిక 489 శనివారం 12 జులై 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana


## క్యాన్సర్ కలకలం

**మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో అనుమానిత లక్షణాలు**

**సంజీవని అభియాన్‌తో వెలుగులోకి వచ్చిన షాకింగ్ నిజాలు**



మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో క్యాన్సర్ మహమ్మారి తీవ్ర కలకలం రేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సంజీవని అభియాన్' ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షల్లో వేలాది మంది మహిళల్లో క్యాన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడ్డాయి. ఇది స్థానిక ప్రజలతో పాటు, ప్రభుత్వ వర్గాల్లోనూ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.



# రణరంగం ఖరారు?

బీసీ రిజర్వేషన్ల పెంపుతో సర్పంచ్ ఎన్నికలు

కుల గణన ఆధారంగా కీలక నిర్ణయం

రాజకీయ సమతుల్యత దిశగా అడుగులు

42% రిజర్వేషన్లకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్

హైకోర్టు ఆదేశాలతో వేగవంతమైన ప్రక్రియ

*బీసీ రిజర్వేషన్ల పెంపునకు అనుగుణంగా రాష్ట్రంలో అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018 సవరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. త్వరలోనే ఈ చట్టంలో అవసరమైన సవరణలు ప్రభుత్వం చేపడుతుంది. గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీలకు మండలం యూనిట్‌గా, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా యూనిట్‌గా, జడ్పీ చైర్మన్‌లకు రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్లను ఖరారు చేస్తారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు, ఈ ఎన్నికలు స్థానిక స్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత సమతుల్యం చేస్తాయని, తద్వారా అన్ని వర్గాల ప్రజలకు పాలనలో భాగస్వామ్యం లభిస్తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.*

**హైదరాబాద్, జూలై 11,** 2025: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది! బీసీలకు (వెనుకబడిన తరగతులు) 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలపడంతో ఎన్నికల ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లైంది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుండా ఈ కీలక నిర్ణయం తీసుకోవడం గమనార్హం. హైకోర్టు సైతం నెలాఖరులోపు రిజర్వేషన్లను ఖరారు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించడంతో, ఈ ప్రక్రియ మరింత వేగవంతమైంది.

బీసీలకు పెరిగిన ప్రాతినిధ్యం: గతంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఉండగా, ఇప్పుడు వాటిని 42 శాతానికి పెంచడం బీసీల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినట్లైంది. కొత్త పంచాయతీరాజ్ చట్టం ప్రకారం, గ్రామ పంచాయతీల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు, అలాగే మండల పరిషత్‌లలో ఎంపీటీసీ స్థానాలకు ఈ 42 శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయి. రాష్ట్ర ప్రణాళికా విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన కుల గణన (ఎంపిరికల్ డేటా) ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకున్నారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదికను కూడా

మిగతా 2లో

## బీజేపీ పాలనలో హక్కుల కోసం యువత పోరాడాలి

**రాజ్యాంగం నుంచి సెక్యులర్, సోషలిజం పదాలను తొలగిస్తున్న బీజేపీ**

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే**



బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం నుంచి లౌకిక, సామ్యవాద పదాలను తొలగిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. ఒడిశాలో జరిగిన సంవిదాన్ బచావో సమావేశ్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు.

## అమెరికాలో ఉద్యోగాల కుదింపు

**1300 మందికిపైగా దౌత్యాధికారుల తొలగింపు..!**

**లేఆఫ్ నోటీసుల జారీ**

అమెరికా లో ఉద్యోగాల కుదింపు జరుగుతోంది. విదేశాంగ శాఖలో చర్యలు చేపట్టిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం.. 1300 మందికిపైగా దౌత్యాధి కారులను తొలగించేందుకు సిద్ధమైంది. 1107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నట్లు తెలుస్తోంది.



## ఎన్ని రోజులైనా చర్చకు సిద్ధం

**రేవంత్‌రెడ్డిది కవర్ పాయింట్ ప్రజంటేషన్**

**299 టీఎంసీలపై కాంగ్రెస్ అబద్ధపు ప్రచారం**

**ఉమ్మడి రాష్ట్రంలో ఆ లెక్క తేల్చిందే కాంగ్రెస్**

**మాజీ మంత్రి హరీష్ రావు**



## విద్యారంగంలో సంస్కరణలు

**తెలంగాణ సర్కారు బడిలో 'ఫేస్' చెక్ టీచర్ల హాజరుకు కొత్త టెక్నాలజీ!**

**అలసత్వంపై పోరుకు విద్యారంగంలో సీఎం రేవంత్ సంస్కరణలు**

**కరీంనగర్, జూలై 11,** ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్న అపవాదు ఎప్పటి నుంచో ఉంది. బోధన కన్నా వ్యక్తిగత పనులకే ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారన్న ఆరోపణలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ఒక ప్రధాన కారణం. ఈ పరిస్థితిని సమూలంగా మార్చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే లక్ష్యంతో, టీచర్ల క్రమశిక్షణను పెంచేందుకు విప్లవాత్మక

మిగతా 2లో





## రాజీనామాకు ఆమోదం

**'మా ఆరోపణలు పార్టీ సిద్ధాంతానికి విరుద్ధం'**

**రాజాసింగ్ రాజీనామాకు అధిష్ఠానం ఆమోదం**

## ప్రతి మండలానికి లైసెన్స్‌డ్ సర్వేయర్లు

**నియామకానికి సంబంధించి మంత్రి పొంగులేటి కీలక ప్రకటన**

**27వ తేదిన ఫైనల్ ఎగ్జామ్ నిర్వహిస్తామని వెల్లడి**




## హైకోర్టు షాక్

**ఇంజనీరింగ్ కాలేజీలకు హైకోర్టు షాక్**

**ఫీజులు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వని హైకోర్టు**

**రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందన్న ఉన్నత న్యాయస్థానం**





## కొనసాగుతోన్న వరద ప్రవాహం

**భద్రాచలం వద్ద 33 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం**

**భక్తులు లోతుకు వెళ్లకుండా చర్యలు చేపట్టిన అధికారులు**

**స్లూయిజుల వద్ద ఇసుక బస్తాలను సిద్ధం చేసిన అధికారులు**

## బీజేపీ పాలనలో యువత హక్కుల కోసం పోరాడాలి

భువనేశ్వర్: బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం నుంచి లౌకిక, సామ్యవాద పదాలను తొలగిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఒడిశాలో జరిగిన సంవిదాన్ బచావో సమావేశ్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. దళితులు, గిరిజనులు, ఈ దేశ యువత తమ హక్కుల కోసం బీజేపీ పాలనలో పోరాడాల్సి ఉంటుందన్నారు. ఒడిశాలోని దళితులు, ప్రభుత్వ ఆఫీసర్లపై బీజేపీ మద్దతుదారులు అటాక్ చేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. పేదలు, దళితులు, గిరిజనులు తమ హక్కుల కోసం పోరాటం చేయడం నేర్చుకోకుంటే వాళ్లను బీజేపీ తుడిచి వేస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం 160 పీఎస్‌యూలను ఏర్పాటు చేస్తే, బీజేపీ వాటిల్లో 23ను ప్రైవేటు పరం చేసిందన్నారు.

## ప్రతి మండలానికి లైసెన్స్‌డ్ సర్వేయర్లు

హైదరాబాద్: లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకానికి సంబంధించి ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి మండలానికి 4 – 6 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను నియమిస్తున్నట్లుగా ఆయన వివరించారు. సచివాలయంలో శుక్రవారం రెవెన్యూశాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 27న ట్రైనింగ్ పొందిన లైసెన్స్‌డ్ సర్వేయర్లకు తుది పరీక్ష నిర్వహిస్తామని ఆ తర్వాత 28, 29 తేదీల్లో జేఎన్టీయూ ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్స్ పరీక్షలను నిర్వహిస్తామని చెప్పారు.ఆగస్టు 12న ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు సర్వేయర్లతోపాటు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను కూడా నియమించనున్నట్లు తెలిపారు. నక్షా లేని 413 గ్రామాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. నక్షా కోసం 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా రీసర్వే చేశామని పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి వివరించారు. వీటి ఫలితాలను పరిగణనలోకి తీసుకుని మిగిలిన గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.

## అమెరికాలో ఉద్యోగాల కుదింపు..

**అమెరికా:** అమెరికా లో ఉద్యోగాల కుదింపు జరుగుతోంది. విదేశాంగ శాఖలో చర్యలు చేపట్టిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం.. 1300 మందికిపైగా దౌత్యాధికారులను తొలగించేందుకు సిద్ధమైంది. ఆ జాబితాలో 1107 మంది సివిల్ సర్వెంట్లు, స్థానికంగా పనిచేస్తున్న 246 మంది దౌత్యవేత్తలు ఉన్నట్లు తెలుస్తోంది. వారందరికీ లేఆఫ్ నోటీసుల జారీ మొదలైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. నోటీసులు అందుకున్న దౌత్యవేత్తలు, సివిల్ సర్వెంట్లను 120 రోజులపాటు సెలవుల్లో ఉంచనున్నారని, ఆ తర్వాత అధికారికంగా ఉద్యోగం నుంచి తొలగిస్తారని తెలిసింది. వారిలో చాలామందికి 60 రోజుల సమయం మాత్రమే ఇచ్చినట్లు సమాచారం. శాఖల పునర్వ్యవస్థీకరణలో భాగంగా దౌత్య ప్రాధాన్యాలపై దృష్టి పెట్టామని తాజా నోటీసుల్లో పేర్కొన్నట్లు తెలుస్తోంది.ట్రంప్ యంత్రాంగం ప్రణాళికను అధ్యక్షుడు ట్రంప్, విదేశాంగ మంత్రి మార్కో రూబియోతోపాటు వారి మిత్రపక్షాలు ప్రశంసిస్తున్నప్పటికీ.. ప్రస్తుత, మాజీ దౌత్యవేత్తలు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విదేశాల్లో ఇప్పటికే ఉన్న ముప్పుతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యాన్ని తాజా చర్యలు బలహీనపరుస్తాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు.కాగా విదేశాంగ శాఖలో ఉద్యోగాల కోతలను నిలిపివేయాలని కోరుతూ అమెరికన్ ఫారిన్ సర్వీసెస్ అసోసియేషన్ గత నెలలోనే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. విదేశీ సేవలందించే ఈ విభాగానికి అంతరాయం కలిగించడం జాతీయ ప్రయోజనాలను ప్రమాదంలో పడేస్తుందని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికన్లపై ప్రభావం పడుతుందని అసోసియేషన్ అధ్యక్షుడు టామ్ యజ్డ్‌గెర్డీ అభిప్రాయపడ్డారు.అయితే అమెరికా ప్రభుత్వ వ్యయాల తగ్గింపు ప్రణాళికలో భాగంగా పెద్దఎత్తున ఫెడరల్ ఉద్యోగులను ట్రంప్ యంత్రాంగం తొలగిస్తోంది.

## అసెంబ్లీలో ఎన్ని రోజులైనా చర్చకు సిద్ధం

హైదరాబాద్, జూలై11 : తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులు, నీటి వాటాల్లో నిజానిజాలను తేల్చేందుకు దమ్ముంటే సీఎం రేవంత్‌రెడ్డికి నచ్చిన తేదీల్లో అసెంబ్లీలో చర్చ పెట్టాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'శాసనసభలో చర్చకు మేం సిద్ధం. కానీ ఒకటే షరతు! మైక్ కట్ చేయవద్దు.. అసెంబ్లీని వాయిదా వేసి పారిపోవద్దు. ఎన్ని రోజులైనా ఎన్ని గంటలైనా చర్చిద్దాం' అంటూ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రికి బేసిన్‌లు తెల్వయి.. సాగునీటి మంత్రికి బేసిక్‌లు తెల్వయి అంటూ ఎద్దేవాచేశారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట గత నెల నిర్వహించిన విచారణకు హరీశ్ హాజరైన విషయం తెలిసిందే. ప్రాజెక్టుకు సంబంధించి క్యాబినెట్ నిర్ణయాలు తదితర సమాచారాన్ని అందజేశారు. అదనపు సమాచారాన్ని అందించేందుకు హరీశ్ మరోసారి జస్టిస్ ఘోష్‌ను శుక్రవారం కలిశారు. అనంతరం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఇటీవల ప్రభుత్వం ప్రజాభవన్‌లో నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో వెల్లండించిన అంశాలను తీవ్రంగా ఖండించారు.

## రణరంగం షురూ!

పరిగణనలోకి తీసుకున్నారు. ఇది గ్రామీణ స్థానిక సంస్థల్లో బీసీలకు మరింత మెరుగైన ప్రాతినిధ్యం లభిస్తుందని ప్రభుత్వం పేర్కొంది.ఎన్నికల కసరత్తు పూర్తి: దశలవారీగా పోలింగ్ ప్రణాళికరాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. సిబ్బందికి శిక్షణ, పోలింగ్ కేంద్రాల ఎంపిక పనులు పూర్తయ్యాయి. ప్రతి మండలంలో ఐదు ఎంపీటీసీ స్థానాలు ఉండేలా పునర్విభజన ప్రక్రియ కూడా గురువారంతో ముగిసింది. రాష్ట్రంలో 12,777 గ్రామ పంచాయతీలు, 5,982 ఎంపీటీసీ స్థానాలు, 585 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ప్రభుత్వం ప్రస్తుతానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ముందుగా నిర్వహించి, ఆ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని ప్రణాళిక వేసింది. ఈ వ్యూహాత్మక నిర్ణయం ఎన్నికల ప్రక్రియను సులభతరం చేస్తుందని భావిస్తున్నారు.

## విద్యారంగంలో సంస్కరణలు

సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.

తెలంగాణ విద్యాశాఖ ఇప్పుడు టీచర్ల హాజరును ఫేషియల్ రికగ్నిషన్ (ముఖ గుర్తింపు) టెక్నాలజీ ద్వారా ట్రాక్ చేయాలనే ప్రతిపాదనను కేబినెట్ ముందు ఉంచింది. ఈ వ్యవస్థ ఇప్పటికే పెద్దపల్లి జిల్లాలో విజయవంతంగా అమలవుతోంది. అక్కడ టీచర్లు సమయపాలన పాటించడం, బోధనలో క్రమశిక్షణ పెరగడం వంటి సానుకూల ఫలితాలు కనిపించాయి. పెద్దపల్లి జిల్లాలో లభించిన ఈ సానుకూల స్పందనతో, ఇప్పుడు దీన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. "స్కూల్‌కి సమయానికి రాకపోతే, ఫేస్ స్కాన్ చెబుతుంది!" అనేలా టీచర్లలో బాధ్యతను పెంపొందించాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. ఈ విధానంతో ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెరుగుతుందని విద్యాశాఖ ఆశిస్తోంది. టీచర్లు క్రమం తప్పకుండా హాజరై, నాణ్యమైన బోధన అందిస్తే, ప్రభుత్వ బడులు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా నిలుస్తాయని అంచనా.

**టెక్నాలజీతో సవాళ్లు: ఖర్చులు, గోప్యతా ఆందోళనలు**

అయితే, ఫేషియల్ రికగ్నిషన్ విధానం అమలు చేయడానికి కొన్ని సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. ఈ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేయడానికి భారీ ఖర్చు, తలెత్తే సాంకేతిక సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడం, అలాగే టీచర్ల నుంచి వ్యతిరేకత వంటివి వీటిలో ప్రధానమైనవి. "స్కూల్‌లో టీచర్ ఫేస్ స్కాన్ చేస్తే, విద్యార్థుల ఫ్యూచర్ ఆటోమేటిక్‌గా సెట్ అవుతుందా?" అని కొంతమంది తల్లిదండ్రులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా, టీచర్ల గోప్యత మరియు డేటా సెక్యూరిటీపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ సవాళ్లను ప్రభుత్వం ఎంత సమర్థవంతంగా అధిగమిస్తుందో దానిపైనే ఈ టెక్ ప్రయోగం విజయం ఆధారపడి ఉంటుంది. తెలంగాణ విద్యా రంగంలో వస్తున్న ఈ మార్పులు ఎలాంటి ఫలితాలను ఇస్తాయో వేచి చూడాలి.

## ఇంజినీరింగ్ కాలేజీలకు హైకోర్టు షాక్

హైదరాబాద్: ప్రైవేట్ ఇంజినీరింగ్‌కళాశాలలకు హైకోర్టులో చుక్కెదురైంది. ఫీజులు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఆయా కాలేజీలు దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫీజుల పెంపు కోసం ఇచ్చిన వినతులపై తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ (టీఏఎఫ్ఆర్‌సీ) నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఆరు వారాల్లో నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే తుది నిర్ణయంపైనే ఫీజుల పెంపు ఆధారపడి ఉంటుందని ఉన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పింది.ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల పెంపునకు సంబంధించి ఏటా ఓ తంతు నడుస్తోందంటూ టీఏఎఫ్ఆర్‌సీ తీరుపై గురువారం విచారణ సందర్భంగా హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఏటా కాలేజీలు ఫీజుల పెంపునకు ప్రతిపాదనలు చేయడం, కౌన్సెలింగ్ పూర్తయి అడ్మిషన్‌లు చేపట్టేదాకా దానిపై టీఏఎఫ్ఆర్‌సీ సిఫారసులు చేయకపోవడం, కాలేజీలు కోర్టును ఆశ్రయించడం అన్నది ప్రతి ఏటా కొనసాగుతోందని హైకోర్టు వ్యాఖ్యానించింది.

## రాజాసింగ్ రాజీనామాకు అధిష్ఠానం ఆమోదం

హైదరాబాద్: రాజాసింగ్ రాజీనామాను బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. రామచందర్‌రావుకు అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం పట్ల రాజాసింగ్ అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు గత నెల 30న కిషన్‌రెడ్డికి రాజాసింగ్ లేఖ రాశారు. గోషామహల్‌ఎమ్మెల్యే ఇచ్చిన రాజీనామా లేఖను కిషన్‌రెడ్డి అధిష్ఠానానికి పంపారు. ఇవాళ బీజేపీ అధిష్ఠానం రాజీనామాను ఆమోదించింది. రాజాసింగ్ ఆరోపణలు పార్టీ సిద్ధాంతానికి, న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని జేపీ నడ్డా వ్యాఖ్యానించారు.

ఎక్స్‌వేదికగా రాజాసింగ్ పోస్టు : బీజేపీ అధిష్ఠానం రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన తర్వాత ఎక్స్? వేదికగా ఆయన ట్వీట్? చేశారు. హిందుత్వ భావజాలంతో ప్రజలకు సేవ చేయాలని బీజేపీలో చేరానని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యే టికెట్? ఇచ్చిన అధిష్ఠానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుకు కార్యకర్తలు శ్రమిస్తున్నారని చెప్పారు. లక్షలాది బీజేపీ కార్యకర్తల బాధను ఢిల్లీకి తెలపలేకపోతున్నానని వివరించారు. పదవి, అధికారం కోసం బీజేపీకి రాజీనామా చేయలేదని వెల్లడించారు. తాను హిందుత్వం కోసమే పుట్టానని, చివరి శ్వాస వరకు హిందూత్వం కోసమే పనిచేస్తానని రాజాసింగ్ స్పష్టం చేశారు.

## కొనసాగుతోన్న వరద ప్రవాహం

భద్రాచలం: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శుక్రవారం ఉదయానికి గోదావరి నీటిమట్టం 33.5 అడుగుల వద్దకు చేరి ప్రవహిస్తోంది. నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలుపుతున్నారు. గోదావరి నదిలో స్నానమాచరించే భక్తులు లోతుకు వెళ్లకుండా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. గోదావరి ప్రవాహం పెరిగితే భద్రాచలం పట్టణంలోకి వరద నీరు రాకుండా సహాయక చర్యల్లో భాగంగా స్లూయిజుల వద్ద ఇసుక బస్తాలను సిద్ధం చేశారు. వరద నీరు పెరుగుతున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. గోదావరి నీటిమట్టం 43 అడుగులకు చేరితే అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేయనున్నారు.

భద్రాచలంలోని స్నానఘట్టాల కింది వైపు మునగడంతో పూజా సామగ్రిని విక్రయించే చిరు వ్యాపారులు తమ దుకాణాలను కరకట్టపైకి చేరవేశారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి వచ్చిన భక్తులు పుణ్యస్నానాలను ఆచరించారు. స్నానఘట్టాల దగ్గర గజ ఈతగాళ్ల బృందాన్ని ఉంచారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకోవడానికి వీలుగా లాంచీలు, పడవలను సిద్ధం చేశారు.

నాగర్జున సాగర్‌కు కొనసాగుతున్న వరద : ఎగువ ప్రాంతం నుంచి వరద కొనసాగుతుండడంతో సాగర్ జలాశయ నీటిమట్టం కూడా పెరుగుతోంది. మొత్తం నీటి మట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 544 అడుగులకు చేరింది. నాగార్జున సాగర్ జలశయం నీటి నిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 197.61 టీఎంసీలుగా ఉంది. ఎగువ నుండి శ్రీశైలం జలాశయం నుండి సాగర్ జలశయానికి లక్షా 24 వేల క్యూసెక్కుల ఇన్?ఫ్లో వస్తుంది. నీటిమట్టం క్రమంగా పెరుగుతూ ప్రధాన ఆనకట్ట ఎడమ వైపు ఉన్న మట్టి కట్టను నీళ్లు తాకాయి.

శ్రీశైలం ఎడమ గట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి 3,146 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 1,500 క్యూసెక్కుల నీరు దిగువకు వెళుతుండగా శ్రీశైలం ప్రధాన ఆనకట్ట నుంచి నుంచి లక్షా 16 వేల 757 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.10 అడుగులకు చేరి ప్రాజెక్టు నిడుకుండను తలపిస్తూ జలకళను సంతరించుకుంది.

కాళేశ్వరం త్రివేణి సంగమం : గోదావరి నదిపై కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద వరద ప్రవాహంతో నీటి మట్టం పెరుగుతోంది. ఎగువనున్న మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాలకు అక్కడి నుంచి తరలివస్తున్న వరద ప్రవాహంతో కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద అద్భుతమైన జలకళ ఉట్టిపడుతోంది. గోదావరి, ప్రాణహిత నదులు కలిసి పరవళ్లు తొక్కుతున్నాయి. కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద 6.9 మీటర్ల ఎత్తు మేర వరద ప్రవాహిస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజికి వరద ప్రవాహం పెరిగింది. మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్?లో పియర్స్ కుంగినప్పటి నుంచి పూర్తి స్థాయిలో గేట్లను ఎత్తే ఉంచుతున్నారు. దీంతో వచ్చిన నీరు వచ్చినట్లుగా కిందకు వెళుతోంది. అంటే 85 గేట్లు ఎత్తి దాదాపుగా లక్షా 11 వేల 600 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

అన్నదాతలు వర్షాల కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. జూన్ నెలలో విస్తారంగా కురవాల్సిన వర్షాలు ఈ సంవత్సరం మేలోనే కురిశాయి. జూన్‌లో లోటు వర్షపాతమే నమోదైంది. దీంతో రైతన్నల ఆశలు అన్ని జులై నెల మీదనే పెట్టుకున్నారు. వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటున్నారు.

# మహారాష్ట్రలో భారీగా కేన్సర్ కేసులు

### 3 లక్షల మందిలో 15 వేల మంది

ముంబై, జూలై 11, మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు కలకలం రేపుతున్నాయి. 'సంజీవని అభియాన్' ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్‌లో ఈ విషయం వెల్లడైంది. దాదాపు మూడు లక్షల మందికి సర్వే చేయగా, 14 వేల మందికి పైగా కేన్సర్ లక్షణాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే, హింగోలిలో ప్రత్యేక కేన్సర్ ఆసుపత్రి ఏర్పాటు ఆలోచన లేదని, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. దేశంలోనే అత్యధిక కేన్సర్ కేసులు నమోదవుతున్న రాష్ట్రాల్లో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది.మహారాష్ట్రలోని హింగోలి జిల్లాలో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడటం కలకలం రేపుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 'సంజీవని అభియాన్' పథకం ద్వారా నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షల్లో ఈ విషయం వెల్లడైందని ఆరోగ్య శాఖ మంత్రి ప్రకాశ్ అబిత్కర్ అసెంబ్లీలో ప్రకటించారు. మార్చి 8 నుంచి 2,92,996 మందికి సర్వే చేయగా, 14,542 మందిలో కేన్సర్ వంటి లక్షణాలు కనిపించాయి. స్క్రీనింగ్ పరీక్షల అనంతరం ముగ్గురికి గర్భాశయ కేన్సర్, ఒకరికి రొమ్ము కేన్సర్, ఎనిమిది మందికి నోటి కేన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. కేన్సర్ నివారణకు ప్రత్యేక ఆసుపత్రి లేకపోయినా, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లా బలభద్రపురం గ్రామంలోనూ ఒకే ఏడాదిలో 200 మందికిపైగా కేన్సర్ బారినపడ్డారు.హింగోలి జిల్లాలో కేన్సర్ కేసులను గుర్తించడానికి అధికారులు సంజీవని పథకం ద్వారా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో వేలాది మంది మహిళల్లో కేన్సర్ అనుమానిత లక్షణాలు బయటపడ్డాయి. 7000 మందిలో సర్వైకల్, 3,500 మందిలో బ్రెస్ట్, 2000 మందిలో నోటి కేన్సర్ లక్షణాలు ఉన్నట్టు గుర్తించారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి 8 నుంచి మొత్తం 2,92,996 మంది మహిళలకు సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో మహిళలకు కేన్సర్ లక్షణాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగారు. వారి సమాధానాల ఆధారంగా 14,542 మంది మహిళల్లో కేన్సర్ తరహా లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు.అయితే, హింగోలిలో మహిళల కోసం ప్రత్యేక కేన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ఆలోచన లేదని మంత్రి స్పష్టం చేశారు. కానీ, వ్యాధి నిర్ధారణ కోసం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, స్క్రీనింగ్‌లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా, జిల్లా ఆసుపత్రులు, మెడికల్ కాలేజీ ఆసుపత్రుల్లో కేన్సర్‌కు చికిత్స అందిస్తామని మంత్రి చెప్పారు. టాటా మెమోరియల్ ఆస్పత్రి నుంచి శిక్షణ పొందిన 'కేన్సర్ వారియర్స్' ప్రతి నెలా నిపుణులతో కలిసి రెండుసార్లు 11 ఆస్పత్రులను సందర్శిస్తారని అసెంబ్లీకి తెలిపారు. ఎనిమిది జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ కీమోథెరపీ కేంద్రాలను ప్రారంభించామని, అన్ని జిల్లాల్లో వీటిని ఏర్పాటు చేసే ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కాగా, ప్రపంచవ్యాప్తంగా కేన్సర్ మహమ్మారి వేగంగా వ్యాప్తిచెందుతుండటం ఆందోళనకు గురిచేస్తోంది., దేశంలోనే అత్యధికంగా కేన్సర్ కేసులు నమోదవుతున్న ఐదు రాష్ట్రాల్లో మహారాష్ట్ర రెండో స్థానంలో ఉంది. మొదటి స్థానంలో ఉత్తరప్రదేశ్ (2,10,958) నిలిచింది. దీని తర్వాత మహారాష్ట్ర (1,21,717), పశ్చిమ్ బెంగాల్ (1,13,581), బిహార్ (1,09,274) తమిళనాడు (93,536) రాష్ట్రాలు ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి..



# పర్యావరణ పరిరక్షణకు
## ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలి



మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్: శుక్రవారం హుజూర్ నగర్ లో మున్సిపల్ కార్యాలయం కమీషనర్ శ్రీనివాసరెడ్డి మరియు సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతగాని సత్యనారాయణ కళా బృందంతో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ నృత్య నాటిక మరియు కళారూపాలు పట్టణంలో ప్రదర్శించారు.ఈ కళా ప్రదర్శనలో ప్లాస్టిక్ వాడటం వల్ల జరిగే అనర్థాలు మరియు చెత్త పై అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించేలా కళాకారులు అద్భుత ప్రదర్శన చేశారు.స్థానిక కళాకారులు దొంతగాని సత్యనారాయణ యమధర్మరాజుగా,

**-మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి**



జొన్నలగడ్డ గోవిందు చిత్రగుప్తునిగా,భద్రాచలం పాపిగా,ములకలపల్లి శ్రీను యమ భటునిగా ప్రదర్శించిన నాటిక ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది.డాన్స్ మాస్టర్ కస్థాల వీరబాబు, మణిదీప్, శ్వేత మరియు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రదర్శించిన కళా రూపాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా కమీషనర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలు,వ్యాపారస్తులు ప్లాస్టిక్ వాడకుండా ఉంటే పర్యావరణాన్ని పరీక్షించిన వారం అవుతామన్నారు.భూమి మీద ప్లాస్టిక్ వస్తువుల వల్ల చాలా అనర్థాలు వాటిల్లే ప్రమాదం ఉందని మన భవిష్యత్తు తరాలు బాగుండాలి అంటే ప్రజలందరూ ప్లాస్టిక్ ను వాడకుండా నిషేధించాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా చెత్త పై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు.స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి మిర్యాలగూడ రోడ్డు మీదుగా పొట్టి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# అర్హులైన పేదలకు
# ఇండ్లను మంజూరు చేయాలి



మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:హుజూర్ నగర్ పట్టణంలో కోటిఆశలతో ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలని ఫణిగిరి గుట్ట ఆదర్శ కాలనీ ఇళ్ళ సాధన కమిటీ అధ్యక్షులు యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సాధన కమిటీ బృందం గుట్ట వద్ద నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించిన అనంతరం సోమయ్య గౌడ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ పట్టణ పేదల సొంతింటి నెరవేర్చాలనే ఒక గొప్ప సంకల్పంతో రాష్ట్రనీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి రామస్వామి గుట్ట వద్ద 2160 ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టారని వారి సంకల్పం నెరవేరెందుకు పట్టణంలోని అర్హుల గుర్తించాలని పారదర్శకంగా పంపిణీ ఉండాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి మందడి విశాల సభ్యులు ఉప్పతల్లా గోవింద్ షేక్ రహీం నందిపాటి సైదులు నగరికంటి అంజయ్య షేక్ అక్బర్ చల్లా జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**-యల్క సోమయ్య గౌడ్**

# సిపిఎం సీనియర్ నేత కందారపు మురళీ కి
# మాతృవియోగం

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా : సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, సిపిఎం సీనియర్ నేత కందారపు మురళీకి మాతృవియోగం కలిగింది. శ్రీమతి కందారపు రాజమ్మ (82) స్విమ్స్ ఆసుపత్రిలో గత వారం రోజులుగా చికిత్స పొందుతూ, నేటి మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు కన్ను మూశారు. ఆమెకు కందారపు మురళితో పాటు మొత్తం నలుగురు పిల్లలు ఉన్నారు. వృద్ధాప్య సమస్యలతో పాటు మెదడులో బ్లీడింగ్ ఏర్పడడంతో వారం రోజులుగా స్విమ్స్ ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. అంత్యక్రియలు శనివారం నాటి మధ్యాహ్నం కరకంబాడి రోడ్డులోని గోవింద ధామంలో జరుగుతాయని బంధువులు తెలిపారు.



# చేర్యాలలో
# ఎమ్మెల్యే పల్లా జన్మదిన వేడుకలు



మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ:జనగామ నియోజకవర్గం, చేర్యాల పట్టణంలో చేర్యాల పట్టణ ,మండల పార్టీ కమిటీల అధ్యక్షులు ఎమ్మెల్యే%డ%బిఆర్ఎస్ పార్టీ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు చేర్యాల పట్టణంలోని అంగడి బజార్లో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా జరిగినది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రియతమ నేత ప్రజలకు విద్యా,వైద్యం పరంగా సహాయపడుతూ



ఉండడం ఎమ్మెల్యే కే దక్కుతుందని అన్నారు ఎమ్మెల్యే సంపూర్ణ ఆయురారోగ్యాలతో కోలుకొని ప్రజాక్షేత్రంలోనికి రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నరసయ్య, జిల్లా సభ్యులు అంకు గారి శ్రీధర్ రెడ్డి, పట్టణ, మండల,అధ్యక్షులు ముస్త్యాలనాగేశ్వరరావు, అనంతుల మల్లేశం,మాజీ ఎంపీపీలు మేడిశెట్టి శ్రీధర్,ఉల్లంపల్లి కరుణాకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, నిమ్మ రాజీవ్ రెడ్డి, ఫ్లో లోలీడర్ మంగోల్ చంటి, యూత్ ఇంచార్జి శివ గారి అంజయ్య,పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, పట్టణ, మండల,నాయకులు తదితరులు పాల్గొని ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.

# బండి సంజయ్
# జన్మదిన వేడుకలు ఘనంగా

**-సామాన్య కార్యకర్త నుండి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా ఎదిగారు**
**-ఇల్లంతకుంట మండల బీజేపీ అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్**


మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 11 జులై :ఇల్లంతకుంట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ భారతీయ జనతా పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా ప్రారంభమై రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారని చెప్పారు.అదేవిధంగా ప్రత్యక్ష రాజకీయాలలో కార్పొరేటర్ స్థాయి నుండి దేశ హెూం శాఖ సహాయ మంత్రిగా ఎదిగారని పేర్కొన్నారు.బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మోడీ బహుమతి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. ఈ మోడీ బహుమతి కార్యక్రమంలో మొదటగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఆ తదుపరి ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు గల విద్యార్థులకు మోడీ బహుమతిగా కిట్ బ్యాగ్ అందజేసే కార్యక్రమాన్ని చేపడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం,జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్,మామిడి హరీష్ ,కొలనూరు ముత్తవ్వ, అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి,మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల



సంతోష్,తాజా మాజీ సర్పంచులు కాచం శ్రీనివాస్ రెడ్డి చింతలపల్లి తిరుపతిరెడ్డి , మండల నాయకులు పున్ని సంపత్,గుంటి మహేష్ ,ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి,కర్ల లక్ష్మణ్ అమ్ముల అశోక్,యాద సంపత్ బూత్ అధ్యక్షులు పిల్లి గోపాల్, దండు సురేష్ ,సుధగోని శ్రీకాంత్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొజ్జల బృందమ్మకి జన్మదిన శుభాకాంక్షలు

మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి నియోజకవర్గం :బొజ్జల బృందమ్మ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పులి శ్రీకాంత్ ...గత 50 సంవత్సరాలుగా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఒక కన్న తల్లిగా ఉంటూ ఎంతోమంది పేద ,బడుగు, బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలబడి వారికి ఏ కష్టం వచ్చినా బొజ్జల కుటుంబం ఉంటుంది అని భరోసా ఇచ్చిన గొప్ప మహిళ మాతృమూర్తి బొజ్జల బృందమ్మ గారికి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు అడ్వకేట్ పులి శ్రీకాంత్( మాజీ సైనికులు)., అడ్వకేట్ పులి పుష్పలత మరియు అడ్వకేట్ గణేష్ పాల్గొన్నారు.



# స్టిక్కర్లపై కఠిన చర్యలు



-తిరుపతి రూరల్ పోలీస్ తనిఖీలు

ప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా :అనధికారికంగా వాహనాలపై "పోలీస్", "ప్రెస్" స్టిక్కర్లు అతికించి, వాటిని దుర్వినియోగం చేసే వాటిని నియంత్రించేందుకు తిరుపతి రూరల్ పోలీసులు చర్యలకు దిగారు. తిరుపతి రూరల్ సీఐ చిన్న గోవిందు ఆదేశాల మేరకు ఎస్ఐలు రామకృష్ణ, షేక్ షా వల్లి శుక్రవారం సాయంత్రం ఎంఆర్ పల్లి రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో అనుమతి లేని స్టిక్కర్లు ఉన్న వాహనాలపై పోలీసులు తక్షణమే చర్యలు తీసుకున్నారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతున్న కొందరిపై చలానాలు విధించారు. ప్రత్యేకించి 'పోలీస్' లేదా 'ప్రెస్' స్టిక్కర్లు వేసుకొని, అధికారిక గుర్తింపు లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాహనదారులపై పోలీసులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.ఇలాంటి అనధికారిక స్టిక్కర్లతో ప్రజలను భయపెట్టడం లేదా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించడం సహించబడదని ఎస్సైలు స్పష్టం చేశారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి అన్ని అవసరమైన డాక్యుమెంట్లు కలిగి ఉండాలని, అధికారిక గుర్తింపు లేకుండా స్టిక్కర్లు వాడితే చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.

# ఉపాధి హామీ పథకం బిల్లులు విడుదలపై

## హర్షం వ్యక్తం చేసిన బీదరవీంద్ర



ప్రజాప్రతినిధి//తిరుపతి:231 కోట్ల ఉపాధి హామీ పథకం పెండింగ్ బిల్లుల విడుదలకు మార్గం ఇది వరకే సుగమం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి తో 100 కోట్లు విడుదల కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులపై హర్షం ఎమ్మెల్సీ ఉపాధి హామీ పెండింగ్ నిధుల సాధన కమిటీ సమన్వయకర్త బీద రవిచంద్ర ఉపాధి నిధుల సాధనలో సహకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ విద్య ఐటి శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కేంద్ర మంత్రి వర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నరేగా కమిటీ సభ్యులు గురుమూర్తి సుభాషిణి కీ శే పేరయ్య కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు 2014 2019 మధ్యకాలంకి సంబంధించి ఉపాధి హామీ పథకం పెండింగ్ బకాయిల విడుదలకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం శుభ పరిణామం టిడిపి ప్రభుత్వ హయాంలో 2014, 19 చేపట్టిన ఉపాధి హామీ పథకం పనుల బిల్లులు మంజూరు కాకుండా తదనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వం కక్షపూరితంగా నిలిపేసింది ఎటువంటి కోర్టు కేసులు విజిలెన్స్ ఎంక్వయిరీలు లేకుండా 331 కోట్ల రూపాయల పెండింగ్ నిధుల విడుదల చేయాలని కూటమి ప్రభుత్వం గత మంత్రిమండలిలో ఆమోదం తెలిపింది 231 కోట్ల రూపాయల విడుదలకు అవకాశం లేకుండా గత ప్రభుత్వం కుట్ర పని అడ్డుకోవడంతో కూటమి ప్రభుత్వం తొలి దశలో 100 కోట్లు మాత్రమే విడుదల చేసింది నాడు హైకోర్టును ఆశ్రయించి బిల్లుల మంజూరుకు అనుకూల తీర్పు తెచ్చుకున్నా నాటి వైసిపి ప్రభుత్వం కేంద్రానికి తప్పుడు నివేదికలు పంపి అడ్డుకుంది నాటి వైసిపి ప్రభుత్వ వికృత చర్యల వల్ల ఉపాధి హామీ పనులు చేపట్టిన వేలాది మంది అప్పుల ఊబిలో కూలిపోయారు మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం బకాయిలపై దృష్టి సాధించి నిధుల విడుదలకు ప్రయత్నం చేయగా అప్పటికే క్లోజ్ లో ఉన్న 4,22,633 పనులలో 3,52,788 పనుల బిల్లుల విడుదలకు కేంద్రం సమ్మతించింది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన బిల్లుల మంజూర కొరకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతూ ఇప్పటికి అనుమతులు పొందగలిగాం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తుల మేరకు కొన్ని రోజుల క్రితం అన్ గోవింగ్లో ఉన్న పనులకు 100 కోట్ల పెండింగ్ ఉపాధి నిధులను విడుదల చేసింది క్లోజ్ లో ఉన్న పనులకు మరి కొన్ని రోజులో మరో 231 కోట్ల నిధులు విడుదల కానున్నాయి కేంద్ర ప్రభుత్వ నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ గా ఇవ్వాల్సిన 221 కోట్ల నిధులను త్వరలో విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సాధించిన ఈ నిధుల మంజూరు విజయంతో కక్ష సాధింపు చర్యలు ఎల్లకాలం సాగవని మరోసారి రుజువైంది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో


## మత్స్యా రైతులకు ఘన సన్మానం



నేరేడుచర్ల//మనప్రజాప్రతినిధి:జాతీయ మత్స్య రైతు దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో మత్స్య రైతులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షత వహించగా మత్స్య రైతులు , కొణతం.సైదిరెడ్డి, బల్లె బాబ్జి, మత్స్య సహకార సంఘం చైర్మన్ యామిని వీరయ్య లను ఘనంగా సత్కరించారు.క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రభుత్వం మత్స్య పరిశ్రమ అభివృద్ధికి అనేక సహాయ కార్యక్రమాలు చేపడుతుండగా, వ్యక్తిగతంగా తన పొలాన్ని చెరువుగా మలిచి ఈ రంగాన్ని ప్రోత్సహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మత్స్య రైతులను అభినందించడం గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్లు బట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి నాగేశ్వరరావు, సభ్యులు చిలకరాజు శ్రీను తక్కెళ్ళ.నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు

## భూమిపూజ చేసినకొమ్మూరి



మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం, మద్దూరు,మండలంలోని,లద్నూరు,మర్మముల,నరసాయపల్లి,గ్రామల లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో లబ్ధిదారులతో కలిసిన జనగామ మాజీ శాసనసభ్యులు మరియు డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి తన సొంత గ్రామం నరసాయపల్లి లో భూమి పూజ చేశారు..ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సోంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చుతుందన్నారు. . లబ్ధిదారులకు విడతల వారీగా రూ.ఐదు లక్షల సాయం అందనుందన్నారు..ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు మరియు రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేసి ఆ బారాన్ని రాష్ట్ర ప్రజాలపై పెట్టింది.కావున తెలంగాణ ప్రజలు గత మోసపూరిత పాలనకు ఇప్పటి ప్రజా పాలనకు వత్యాసాన్ని గమనించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మరోసారి మన కాంగ్రెస్ అభ్యర్ధులను భారీ మెజారిటీ తో గెలిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, ఎంపిటిసి రాజేశ్వర్ రెడ్డి,కామిడి రమేశ్ రెడ్డి, మండల అధ్యక్షుడు మ్యాక మల్లేష్,మాజీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్,ముస్త్యాల మనోహర్,మైనారిటీ అద్యక్షులు శౌకత్ భాయ్, తాజ్ భాయ్,జిల్లా సీనియర్ నాయకులు రాగుల శ్రీనివాస్ రెడ్డి, బోయిని శ్రీనివాస్,ఇతర మండల నాయకులు మరియు సీనియర్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# మంత్రికి వినతి...



మనప్రజాప్రతినిధి//తేదీ 11 /7 /2025 శుక్రవారం :తిరుమలగిరి:రిజిస్టర్డ్ ఆర్.ఎం.పి,పి.ఎం.పి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు ఇచ్చి పూర్తి కాని వారికి ట్రైనింగ్ పూర్తి చేయిస్తారని...శుక్రవారం తిరుమలగిరి కి వచ్చిన రాష్ట్ర భారీ నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమకుమార్ రెడ్డిని తినతి పత్రం అందజేసి కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆనాటిముఖ్యమంత్రిదివంగత నేతడాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు గ్రామీణ వైద్యుల సమస్యల పట్ల స్పందించి 1279 జీవోను జారీ చేసినారు ఈ జీవోలో 1000 గంటల శిక్షణ తరగతులు మరియు 104,108 అంబులెన్స్ లో ప్రాక్టికల్స్ కూడా పూర్తయినాయని వారికి పరీక్షలు నిర్వహించి కమ్యూనిటీ పారామెడికల్ సర్టిఫికెట్స్ ఇస్తామని అన్నారు.అర్ధాంతరంగా ట్రైనింగ్ ఆగిపోయినదని తెలిపారు.2014 ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితి మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినట్లయితే గ్రామీణ వైద్యులకు ట్రైనింగ్ పూర్తి చేసి సర్టిఫికెట్స్ మంజూరు చేయిస్తామని ప్రకటించి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడగానే 428 జీవో ద్వారా ట్రైనింగ్ ఇస్తామని జీవో జారీ చేశారు.పది సంవత్సరాల కాలంలో గ్రామీణ వైద్యుల సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నది.2014 మరియు 2019 - 2024 మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో పెట్టినారు. కావున మాయందు దయవుంచి జీవోని అమలుపరచగలరని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జె లక్ష్మణ్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పి వెంకన్న,తుంగతుర్తి జోనల్ ఇంచార్జ్ జలగం రామచంద్రన్ గౌడ్,తుంగతుర్తి జోనల్ ఉపాధ్యక్షులు జి నాగరాజు,తుంగతుర్తి జోనల్ కోశాధికారి. పులుసు శేఖర్,జిల్లా మెంబర్ ఎం వెంకటేశ్వర్లు,జాజిరెడ్డిగూడెం మండలం అధ్యక్షులు ఎం రవి,ప్రధాన కార్యదర్శి బి లక్ష్మయ్య,తిరుమలగిరి మండల అధ్యక్షులు బి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# షేక్ షబ్బీర్ మియాకు

## ఘనంగా వేడుకలు



సత్తుపల్లి/మనప్రజాప్రతినిధి న్యూస్ జూలై 11 :ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని స్థానిక వెంగళరావు నగర్ కాలనీలో ఉన్నటువంటి మేరాజ్ మసీదుకు చెందిన నీటిపారుదల శాఖలో ఉద్యోగ విరమణ చేసిన తర్వాత ఇప్పటివరకు ఒకసారి హజ్ యాత్ర,మూడుసార్లు ఉమ్రా యాత్రకు సౌదీ అరేబియాలోని పవిత్రమైన మక్కా నగరానికి మరియు పవిత్రమైన మదీనా నగరానికి పర్యటించడం జరిగింది. అదేవిధంగా మరొక్కసారి ఉమ్రాయాత్రకు వెళ్లాలని సంకల్పించుకుని అన్ని ఏర్పాట్లు చేసుకొని ఆదివారం రోజు బయలుదేరే సందర్భంలో శుక్రవారం రాత్రి స్థానిక మేరాజ్ మసీదులో మసీదు కమిటీ సభ్యులు మరియు సత్తుపల్లి పట్టణ ముస్లింలు షేక్ షబ్బీర్ మియాకు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా పవిత్రమైన ఉమ్రాయాత్రకు వెళుతున్నటువంటి షేక్ షబ్బీర్ మియా కు శుభాకాంక్షలు తెలియజేశారు.అతి తక్కువ మందికి ఇలాంటి ఆధ్యాత్మిక ఉమ్రా యాత్రకు వెళ్ళే అవకాశం ఉంటుంది అని,ఈ పవిత్రమైన ఉమ్రా యాత్రకు సంతోషంగా వెళ్లి విజయవంతంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో షేక్ షబ్బీర్ మియా సహోద్యోగులు,జామే మస్జిద్ ఇమాం అబ్దుల్ అలీం,మేరాజ్ మస్జిద్ ఇమాం, మహ్మద్ అమీర్ జానీ,మేరాజ్ మసీద్ కమిటీ సదర్ షేక్ సలీం మిర్జా బేగ్, సెక్రటరీ షేక్ మస్తాన్, కమిటీ సభ్యులు సత్తుపల్లి పట్టణ ముస్లిం సోదరులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఆదివారం ఉమ్రా యాత్రకు బయలుదేరి వెళుతున్న షబ్బీర్ మియా కు శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలిపారు.

# ఎమ్మార్వో కి వినతి పత్రం



మనప్రజాప్రతినిధి//పాలక వీడు: పాలకవీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమి నందు సర్వేనెంబర్ 445 మరియు 99 నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలు నిర్మాణమునకు స్థలము కేటాయించవలసినదిగా పాలకీడు మండల ఎమ్మార్వో కి ఎంఆర్పిఎస్ పక్షాన వినతి పత్రం అందించడం జరిగినది. అదే సమయంలో స్థల కేటాయింపు తో పాటు భవన నిర్మాణమునకు ప్రభుత్వం ద్వారా నిధుల సిఫారసు కు సహకరించవలసినదిగా వారిని వినతిపత్రంలో విన్నవించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పాలకీడు మండల ఇంన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ పోతుగంటి మధు మాదిగ పాలకీడు గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మీసాల బాలయ్య మాదిగ మాతంగి ఏసురత్నం మాదిగ కొత్తపల్లి సుందరయ్య మాదిగ నిమ్మాది సుందరయ్య మాదిగ మాతంగి సోమయ్య మాదిగ నిమ్మాది కొండలు మాదిగ గుబ్బపల్లి సైదులు మాదిగ బరిగల విజయ మాదిగ తదితరులు పాల్గొన్నారు

# దీక్షను జయప్రదం చేయాలి



మనప్రజాప్రతినిధి //చేర్యాల జనగామ: జనగామ నియోజకవర్గం చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వృత్తి దిన చర్య లో భాగంగా తాటి, చెట్ల పై నుండి ప్రమాద వశాత్తూ పడి,మరణించిన,వికలాంగులు ఐన వారికి రెండు సంవత్సరాల గడుస్తున్న కానీ వారికి ప్రభుత్వ పరంగా ఇచ్చే ఎక్స్ గ్రేషియాను ఇవ్వకుండా వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ ఆరోపించారు,తాటి చెట్ల నుండి పడిన బాదితులను ఆదుకోవాలని కోరుతూ ఈనెల పద్నాలుగు న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ఒక్కరోజు నిరాహార దీక్షలో జిల్లాలోని ఎక్స్ గ్రేసియా రాని బాదితులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అయన కల్లు గీత కార్మికులకు విజ్ఞప్తి చేశారు,సోమవారం చేర్యాల ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వివిధ మండలాల అద్యక్ష, కార్యదర్శుల సమావేశం ఆంబాల బుచ్చి రాములు గౌడ్ అద్యక్షతన జరిగింది,ఈ సమావేశానికి అరుణ్ హాజరై మాట్లాడుతు, రాష్ట్ర ముఖ్యమంత్రి తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తాటి చెట్ల నుండి పడి,మరణించిన,అంగ వికలాంగులు ఐన కల్లు గీత కార్మికుల ఎక్స్ గ్రేషియా ను రెండు రోజులలో ఇస్తాన ని చెప్పి ఇప్పటివరకు అమలు చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు,గీత కార్మికుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి విస్మరించిందని ఆయన అన్నారు. కల్లుగీత ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఐదు వేల కోట్లు బడ్జెట్లో కేటాయించాలని, పెండింగ్లో ఉన్న ఎక్స్రేషియను వెంటనే ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కల్లు గీత కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల14 న జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు జరిగే ఎక్సు గ్రేషియో బాదితులు ఒక్క రోజు నిరాహార దీక్ష కు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలోతెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం చేర్యాల,కొమురవెల్లి, దుల్మిట్ట,మద్దూరు,మండలాల అధ్యక్ష, కార్యదర్శులు అనగోని నర్సింలు,తాల్లపల్లి రాజు గౌడ్, కొల సత్తయ్య,బొంగోని భాస్కర్ బూడిద చెందు, పట్టణ అద్యక్ష, కార్యదర్శులు గుడాల గణేష్, పచ్చిమడ్ల రాములు, పట్టణ నాయకులు గుడాల రాజయ్య, నేరెళ్ళ నరేష్,పచ్చిమడ్ల సత్తయ్య, ఎలికట్టే రాము,పచ్చిమడ్ల ఐలయ్య, గుడాల యాదగిరి, పచ్చిమడ్ల క్రిష్ణ మూర్తి,కొయ్యడ బాల్ రాజు,తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం పట్ల హర్షం




సూర్యాపేట//ప్రజాప్రతినిధి: బీసీలకు 42శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజా, ఉంద్రుగొండ గిరిదుర్గం చైర్మన్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నిరూపితమైందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. బీసీల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, నిమ్మల శ్రీనివాస్, తండు శ్రీనివాస్ గౌడ్, జ్యోతి కరుణాకర్, నేరెళ్ల మధు ఫారూఖ్, పిల్లల రమేష్ నాయుడు, యాట ఉపేందర్, యాట వెంకన్న,శ్రీధర్,ధర్మ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం






మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ: జనగామ నియోజకవర్గం కొమురవెల్లి మండల కేంద్రంలో శుక్రవారం రోజున జనగామ అభివృద్ధి ప్రదాత, జనగామ ఎమ్మెల్యే. పల్లా రాజేశ్వర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మరియు బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి,ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పోలీస్ బొమ్మ వద్ద కేక్ కట్ చేసి మరియు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొమురవెల్లి మండల ప్రజలు అత్యధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ నాయకులు మరియు బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఫౌండషన్ ఛైర్మెన్ బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సేవకై అంకితమైన పళ్ళ రాజేశ్వరెడ్డి జన్మదినం సందర్భంగా అయన సూచన మేరకు ప్రజల కు అవసరం పడే కార్యక్రమాలు చేయాలనీ సూచించడం తో ఈరోజు ఈ అన్నదాన కార్యక్రమం ని నిర్వహించడం జరిగింది. మల్లికార్జున స్వామి అశీసులతో పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఆరోగ్యం బాగుండాలని,ప్రజా క్షేత్రం లో కి తొందరగా రావాలని కోరుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల డిప్యూటేషన్ రద్దు చేయాలి



మనప్రజాప్రతినిది//మెదక్ జిల్లా చేగుంట జులై 11: మెదక్ జిల్లా లో సొంత ప్రయోజనాల కోసమే ఉపాధ్యాయులు డిప్యూటేషన్లు , ఇన్సూరెన్స్ ఏజెంట్లు , రియల్ ఎస్టేట్ వ్యాపారాల సెటిల్మెంట్లు , చిట్టి వ్యాపారాలు సాగిస్తున్నారని లక్షల పైగా ప్రభుత్వ జీతాలు తీసుకుంటూనే విద్య, బోధన,వృత్తిని అతిక్రమిస్తున్నారని , నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా చలామనవుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయులను తక్షణమే గుర్తించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు అస్తరగల్ల బాలరాజ్ , మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్సేటి రవి ఈరోజు విద్యాశాఖ అధికారి రాధా కిషన్ ని ని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బాల్రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుల అక్రమంగా డిప్టేషన్ తక్షణమే రద్దు చేయండి కారణం లేకుండా, కొందరు అగ్రకులాల ఉపాధ్యాయులు, యూనియన్ సంఘాల పేరిట , కొందరు అమాయక టీచర్లను వేధిస్తున్నారని , గ్రామాల్లో మెజారిటీ వర్గం ఎక్కువగా పేద పిల్లలుగా ఉన్న స్కూల్లో, టీచర్ల చదువు సరిగ్గ చెప్పడం లేదన్నారు. టీచర్లు పాఠశాలల్లో సెల్ ఫోన్లు పట్టుకొని , కాలక్షేపం చేస్తూ , కొందరు చిట్టిల వ్యాపారం పేరిట వ్యాపారం చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధన సరిగ్గా విద్యను అందించడం లేదు అని , కొందరు రియల్ ఎస్టేట్, వ్యాపారంగా తీరిక లేక బిజీగా కోనసాగుతున్నా,వారి పైన దృష్టి సారించి చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు డీఈవో కి వివరించామని అన్నారు. అక్రమ కార్యకలాపాలు చేపడుతున్న ఉపాధ్యాయులను గుర్తించి వీధుల నుండి తొలగించాలన్నారు. కొందరు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల,వ్యక్తిగతంగా సంఘాలు పెట్టుకుని అమాయక తోటి ఉపాధ్యాయులను మానసికంగా వేధిస్తున్నారు అని , తక్షణమే నిబంధనలకు విరుద్ధంగా సొంత ప్రయోజనాలకు కొరకు డిప్టేషన్ వేసుకొని కాలక్షేపం చేస్తున్నటువంటి ఉపాధ్యాయుల వారిని డిప్యూటీషన్లో నుండి తొలగించాలని ఎలాగైతే ప్రభుత్వం ఇచ్చినటువంటి పోస్టింగ్ గ్రామాల్లో సక్రమంగా విధులు నిర్వహించని టీచర్లపై ముందస్తు చర్యల కొరకు కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి డిమాండ్ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఐక్య కార్యాచరణ సమితి మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మెదక్ జిల్లా అధ్యక్షులు ఎం కిరణ్ కుమార్ , ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి మలిశెట్టి రవి మాదిగ , ఎంఎస్ఎఫ్ నాయకులు కృష్ణకుమార్ , ఏసుదాస్, రవికుమార్ కుమార్ , లక్ష్మణ్ ప్రభాకర్, ప్రవీణ్ కుమార్ , మరియు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉత్తమ సర్జన్ గా డాక్టర్ పెంచలయ్య

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా జూలై ,11: అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా ఈ రోజు పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో జిల్లా కలెక్టర్ శ్రీ సందీప్ కుమార్ జా గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రముఖ ప్రభుత్వ సర్జన్ డా. పెంచలయ్య కి ఉత్తమ సర్జన్ గా ప్రశంసా పత్రం అందజేశారు. గత సంవత్సరం జిల్లాలో అత్యధిక ఆపరేషన్లు చేసినందుకు ఈ పురస్కారం లభించింది. ఇదే పురస్కారాన్ని గతంలో ఐదు సార్లు వివిధ ప్రాంతాల్లో అందుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా. రజిత, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఏంజెలీనా,డా. అనిత,డా. సంపత్,డా. గీతాంజలి మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# కంపెనీ యాజమాన్యం
## మొండివైఖరి వివరించుకోవాలి

-యజమాన్యం మొండి వైఖరి విరమించుకోవాలి
-మజ్దూర్ సంఘ్ యూనియన్ నాయకులు




మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా చేగుంట జులై 11: చేగుంట మండలం పరిదిలోని వడియారం గ్రామం లో ఏపీఎల్,అపోలో ట్యూబ్స్ లిమిటెడ్,కంపెనీలో యూనియన్ కార్మికులకు వేతన ఒప్పందం లో కంపెనీ యాజమాన్యం మొండివైఖరి వివరించుకోవాలి అని మజ్దూర్ యూనియన్ నాయకులు అన్నారు, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సంగారెడ్డి లోని లేబర్ కమిషనర్ ముందు ఎన్ని నోటీసులు పెట్టిన, కూడా వేతన ఒప్పందం గురించి చర్చకు రాకుండా,గత 15 నెలల నుండి 69 మంది కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని, ఇందుకు నిరసనగా గత నాలుగు రోజుల,నుండి నల్ల బ్యాచిలు ధరిస్తూ,కంపెనీ గేటు ముందు నినాదాలు చేస్తూన్నా పట్టించుకోవడం లేదన్నారు,యాజమాన్యం రెండు విధాలుగా అవలంబిస్తుందని , యూనియన్ లో ఉన్నవారికి ఒక విధంగా జీతం,. యూనియన్ లో లేని వారికి ఒక విధంగా జీతం ఇస్తున్నదన్ని అన్నారు,ఈ కంపెనీ వల్ల చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ పొలాలలో, యాసిడ్ వాటర్ వచ్చి, పొలాలు చాలా నాశనం అవుతున్నాయి. రైతులు కూడా వచ్చి కంపెనీ యందు చాలాసార్లు కంపెనీ యాజమాన్యంతో మాట్లాడారు కానీ వారికి కూడా న్యాయం జరగలేదు. కంపెనీ మేనేజ్మెంట్ నుండి ఎలాంటి స్పందన లేకపోవడం చాలా దురదృష్టకారం, దీనికి ప్రతిగా 69 మంది యూనియన్ కార్మికులు కలిసి నేటి నుండి శాంతియుతంగా కంపెనీల్లో ట్యూన్ డౌన్ లో పాల్గొనడం జరిగింది.దీనికైనా అపోలో కంపెనీ ట్యూబ్స్ మేనేజ్మెంట్ మా వేతన ఒప్పందం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ, కె. నర్సింలు, రాజ్ కుమార్, రామకృష్ణ ఎన్.శ్రీనివాస్,చవాన్ సురేష్ ,కుమార్,నవీన్ యాదవ్, పెద్దకృష్ణ,సునీల్ పాస్వాన్, శ్రీను ,సత్యం తదితరులు పాల్గొన్నారు

# మొబైల్ హాస్పిటల్,అంబులెన్సు
## సేవలు ప్రారంభం

మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చర్ల మండలం పూసగుప్ప గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చర్ల మండలంలోని చత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్పలో శుక్రవారం రోజు మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్స్ సేవలను ప్రారంభించడం



జరిగింది.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో పాటు, జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లు పాల్గొన్నారు.స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల ద్వారా విడుదలైన కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ హాస్పటల్ ను నిర్మించడం జరిగింది.చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా రోహిత్ రాజు ఐపిఎస్ సారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా అన్నారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం,కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని,కానీ ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా





రహదారిని మరియు ఇప్పుడు ఈ హాస్పిటల్ ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందని అన్నారు.ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అందవలసిన సంక్షేమ పథకాలు కానీ,అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఆదివాసీ ప్రజలకు అందజేయడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదీవాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు.సరిహద్దు చత్తీస్గఢ్ రాష్ట్ర గ్రామాలైన రాంపురం,భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు.ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటి రోడ్డును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్,చర్ల ఇన్స్పెక్టర్ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్, ఇ శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సభకు
## ప్రజలు భారీ ఎత్తున కదలి రావాలి



మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి:తిరుమలగిరి మండల కేంద్రంలోని ఈనెల 14వ రోజున జరగబోయేటువంటి రేషన్ కార్డుల పంపిణీకి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న ముఖ్యమంత్రి గౌరవ శ్రీ పెనుముల రేవంత్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ సభ్యులు ఆంద్ర సామ్యుల్ కి పేరుపేరునా నా యొక్క ధన్యవాదాలు అని యువజన కాంగ్రెస్ నాయకులు బీస్.శ్రీకాంత్ గౌడ్ అన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 14న జరగబోయే బహిరంగ సభను తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు తిరుమలగిరి మున్సిపాలిటీ చుట్టుపక్కల ప్రజలు గ్రామ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంత చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అలాగే గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలించిన రేషన్ కార్డులు పంపిణీ చేయలేదని తను అన్నాడు తద్వారా ప్రజాపాలన వచ్చిన తక్షణమే పేదవారికి రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ నాయొక్క హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

# గోదావరి నది ఉధృతిని పరిశీలించిన జిల్లా ఎస్పీ

మనప్రజాప్రతినిధి//తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది ఉధృతి పెరుగుతున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచించారు. శుక్రవారం రోజు భద్రాచలం కరకట్ట వద్ద గోదావరి నది ఉధృతిని పరిశీలించి అక్కడ ఉన్న అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు.విపత్కర సమయాలలో ప్రజలకు అండగా






ఉండేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు.వరదల నేపథ్యంలో పోలీసు శాఖ తరఫున ఐదు డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

# విద్యార్థుల చేతపాద పూజ






తిరుమలగిరి//మనప్రజాప్రతినిధి:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థుల చేత పాద పూజ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ గారు సినీ గే రచయిత అభినయ శ్రీనివాస్ మండల విద్యాధికారి ఐ శాంతయ్య మోత్కూరు మండల విద్యాధికారి తీపి రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులలో విలువలో పెంపొందుతాయని తల్లిదండ్రుల పట్ల పెద్దలపట్ల గౌరవం పెంపొందుతుందని వక్తలు మాట్లాడారు.ప్రధానోపాధ్యాయులు దామెర శ్రీనివాసులు విద్యార్థుల చేత పాద పూజ చేయించారు.వందేమాతరం ఫౌండేషన్ రవీంద్ర గారు విద్యార్థులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాఠశాలలో నూతనంగా చేరిన 216 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# నాగారంలో 40వ వైద్య శిబిరం విజయవంతం

మనప్రజాప్రతినిధి //తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర: నాగారం పురపాలకసంఘం పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో 40వ రోజు ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహణ:- నాగారం పురపాలకసంఘం పరిధిలోని గోదుమకుంట వార్డు ఆఫీస్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళిక క్రమంలో 40వ రోజు జీనియ హాస్పిటల్ ఈ.సి.ఐ.ఎల్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ హెల్త్ క్యాంప్‌లో నాగారం పురపాలకసంఘం సానిటేషన్



సిబ్బంది సహా 100 మందికి పైగా గ్రామస్తులు చురుకుగా పాల్గొన్నారు. ఆరోగ్య శిబిరంలో కంటి పరిక్ష, దంత పరిక్ష, ఇసిజి, షుగర్, బ్లడ్ ప్రెజర్ తదితర పరిక్షలను అనుభవజ్ఞులైన వైద్యులు నిర్వహించారు. అంతేకాక, అవసరమైన మందుల పంపిణీ కూడా జరగడంతో స్థానికులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలిచింది. మరియు నాగారం పురపాలకసంఘం పరిధిలోని అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు మరియు బిల్ కలెక్టర్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ 100 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజూ వివిధ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల్లో నిత్యం పాల్గొంటూ, కొత్తగా గుర్తించిన పనులను వివరించి నివేదికలు సమర్పిస్తున్నారు. ఈ చర్య ద్వారా వార్డు స్థాయిలో అభివృద్ధి పనులు సమర్థవంతంగా ప్రణాళికాబద్ధంగా కొనసాగుతున్నాయి మరియు ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, వార్డు ఆఫీసర్ ధర్మా రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఏ. బాబు, అన్ని వార్డుల వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మరియు జీనియ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రజక సంఘం కాప్రా మండల అధ్యక్షుడిగా

## పోలాస కిరణ్ కుమార్ నియామకం





మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా: జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చాకలి ఐలమ్మ కాలనీ ధోబి గాట్ లోని సమావేశ మందిరంలో మేడ్చల్ జిల్లా మండల కమిటీల నియామకం జరిగింది.మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు గా మైలారం జనార్ధన్, మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శి గా పొలాస అశోక్ కుమార్,కాప్రా మండల అధ్యక్షులుగా పొలాస కిరణ్ కుమార్,కాప్రా మండలం కార్యదర్శి గా ఓరుగంటి చంద్రమౌళి,ని నియమించారు. ఈ సందర్భంగా పొలాస కిరణ్ మాట్లాడుతూ నాపై ఉన్న నమ్మకంతో నాకు పదవి బాద్యతలు అప్పగించినందుకు రజక సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘం అభివృద్ధి కొరకు నా శక్తి మేరకు కృషి చేస్తానని అన్నారు

# కలెక్టరేట్లో ప్రపంచ జనాభా దినోత్సవం

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా :సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రపంచ జనాభా దినోత్సవం - 2025 సందర్భంగా ప్రత్యేకకార్యక్రమంనిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ గ హాజరై, సభను ప్రారంభించారు. ప్రసంగంలో డా. ఉమా గౌరీ మాట్లాడుతూ %-%జనాభా పెరుగుదల అంటే కేవలం గణాంకాలు కాదు, ఇది మన భవిష్యత్తు పట్ల ఉండవలసిన బాధ్యతను సూచిస్తుంది"



అన్నారు.ఆమె అభిప్రాయపడుతూ, కుటుంబ నియంత్రణ మన సమాజ భద్రతకు, మాతా-శిశు ఆరోగ్యం మన భవిష్యత్ తరాల ఆరోగ్యానికి, మరియు గర్భనిరోధక సాధనాల వినియోగం వ్యక్తిగత నిర్ణయాధికారానికి ప్రతిరూపంగా నిలుస్తాయని వివరించారు.ఆమె మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభా వనరులపై ఒత్తిడిని పెంచి ఆహారం, నీరు, ఆరోగ్యం, విద్య వంటి ప్రాథమిక అవసరాలపై ప్రభావం చూపుతోందని, దీని వలన నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని అన్నారు.ఇలాంటి సందర్భాలలో ప్రతి ఒక్కరికీ సమర్థమైన ఆరోగ్య విద్య, ప్రణాళికబద్ధమైన కుటుంబ జీవితం మీద అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య శాఖలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకి మెరిట్ సర్టిఫికెట్లు మరియు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారులు డా. శోబ డా. సత్యవతి జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. చంద్రకళ, డా. గీత, డా. మల్లేశ్వరి, డా. కౌశిక్ సూపర్వైజర్లు ఎర్రగిన్నల విజయ్ కుమార్, లింగాల అక్షయ్ కుమార్, కమల్ జిల్లాలోని పిహెచ్‌సిలు యుపిహెచ్‌సిలు వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు




# మద్యం సేవించి పట్టుపడితే

## జైలు శిక్ష,జరిమానా తప్పదు

మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా జూలై ,11 :వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా ఒక్కరికి 10,000/- రూపాయల జరిమాన,20 రోజుల జైలు శిక్ష,ఇద్దరికి 3000 రూపాయల జరిమాన 10 రోజుల జైలు శిక్ష,ముగ్గురికి 3000 రూపాయల




జరిమాన,07 రోజుల జైలు శిక్ష,20 మందికి 5000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,13 మందికి 3000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష,ఆరుగురికి 3000 రూపాయల జరిమాన, ఐదు రోజుల జైలు శిక్ష,నాలుగురికి 5000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు, ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష,19మందికి 3000 రూపాయల జరిమాన,05 గురికి 5000 రూపాయల జరిమానా విధిస్తు మేజిస్ట్రేట్ ప్రవీణ్ గారు తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు..వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు వేములవాడ ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో మందు బాబులకు ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు.ఈసందర్భంగా ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ గారు మాట్లాడుతూ...ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు.మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని,ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ ఖమ్మం విద్యార్థులు ఆరోగ్యవంతంగా వుంటేనే ఉన్నత చదువులలో రాణించడానికి సాధ్యమవుతుందని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు.స్కూల్ చైర్ పర్సన్ చొరవ తీసుకుని పేద విద్యార్థులకు వైద్య సమస్యలు రాకుండా రోగాల బారిన పడకుండా పాఠశాలలో ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించాలనే సంకల్పంతో గురువారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యనిపుణులు డా. బి. స్వర్ణ కుమారి, డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్, డా.పరుచూరి వెంకటేశ్వర్రావు, డా. బి. సీతారాం, డాక్టర్ కె. శ్రీధర్ గౌడ్, డా. జి. భార్గవ్, డాక్టర్ ఎం. నాగేశ్వర్ రావు, డాక్టర్ సోహైల్,డాక్టర్ ఎన్. వేణు మాధవరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యూరాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, కంటి, దంత, గుండెకు సంబంధమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం, కంటి సమస్యలు న్నట్లు గుర్తించిన విద్యార్థులందరికీ మరోసారి కంటి పరీక్షలు నిర్వహిస్తామని వైద్యులు వెల్లడించారు.విద్యార్థులు ఎత్తుకు తగ్గట్టు బరువు ఉండాలని,ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.పౌష్టికాహారం లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు వైద్యులు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ కామరాజు , ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.




# యువకుడు దారుణ హత్య

కదిరి//ప్రజాప్రతినిధి న్యూస్:గ్రామ శివారులో హత్యకు గురైన యువకుడు శ్రీ సత్య సాయి జిల్లా:- కదిరి కదిరి మండలంపరిధిలోని బండవాళ్ళపల్లి చెందిన నవీన్ (35) గ్రామ శివారులో దారుణ హత్యకు గురయ్యాడు శుక్రవారం తెల్లవారు జామున బహిర్భూమికి వెళ్లిన అతన్ని కళ్ళల్లో కారం చల్లి కత్తులతో పొడిచి హత్య చేశారు. వివాహిత సంబంధమే కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నట్లు సమాచారం. కదిరి సీఐ నిరంజన్ రెడ్డి



మాట్లాడుతూకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కదిరి సీఐ నిరంజన్ రెడ్డి . పేర్కొన్నారు.

# చందుర్తి మండలం లో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు




మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా జూలై ,11:డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో ఈరోజు చందుర్తి మండలం లో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుండి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సభ్యులు బూర సదానందం మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి గార్లు చేపట్టారు ....ఈ కార్యక్రమంలో మండల పరిధిలో ఉన్నటువంటి 100 కు పైగా ఉపాధ్యాయుల నుండి సభ్యత్వాన్ని సేకరించడం జరిగింది ...ఈ సందర్భంగా రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సదానందం గారు మాట్లాడుతూ రాష్ట్రంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను వెంటనే కూల్చివేయాలని ,వర్షాకాలం కావడంవల్ల శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల వల్ల విద్యార్థులకు ప్రాణహాని జరగవచ్చని తెలిపారు...జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లులు, టిజిఎల్ఐ ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను మరియు పెండింగ్లో ఉన్న డిఏ, లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు....చందుర్తి మండల అధ్యక్షులు గుడిమల్ల సురేష్ మాట్లాడుతూ ప్రమోషన్లలో పీజీహెచ్ఎం, లతోపాటు ఎల్ ఎఫ్ ఎల్, హెచ్ ఎం ప్రమోషన్లు కూడా చేపట్టాలని ప్రమోషన్లలో బీఈడీ చేసిన ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలని కోరారు...ఈ సభ్యత నమోదు కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ మంగళగిరి చక్రపాణి,అంబటి శంకర్, గడప రఘుపతిరావు , చందుర్తి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుడిమల్ల సురేష్ మెట్ట మహేష్ జిల్లా కౌన్సిలర్లు గుండబోయిన శ్రీనివాస్ కొమ్ము జనార్ధన్ కుమార్ జలంధర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

**-పాఠశాలలో వసతుల్లేవ్ ఇప్పటికైనా పట్టించుకోండి.**
**-విద్యాశాఖ అధికారులు పట్టించుకొని చర్యలు తీసుకోవాలి.**
**-కనీసం పిల్లలు కూర్చునే టేబుల్ సౌకర్యాలు లేకుండా పాఠశాలలో తరగతులు ప్రారంభమయ్యాయి**



ఆమదాలవలస//ప్రజాప్రతినిధి: సరుబుజ్జిలి మండలం ప్రభుత్వ పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా పట్టించుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.సరుబుజ్జిలి మండలం లో ఉన్న మండలంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. కనీస పిల్లలు కుర్చీ డానికి టేబుల్ సౌకర్యాలు లేకుండా పాఠశాలలో తరగతులు ప్రారంభమయ్యాయి. విద్యాశాఖ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోంది. సరుబుజ్జిలి మండలం లో కేంద్రం లో ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదికి వెలుతురు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న ఒక గదికి తలుపులు లేవు. గాలి, దుమ్ము, భారీ వర్షం వచ్చినప్పుడు పిల్లలు గదిలో కూర్చోవడానికి కూడా వీలులేని పరిస్థితి ఏర్పడింది. ఈ స్కూల్లో 116 మంది విద్యార్థులున్నారు. పాఠశాలలో మరుగుదొడ్లు సరైనవి కూడా లేవు. స్కూలు బాగాలేదని. వర్షం వస్తే పిల్లలు కూర్చునే పరిస్థితి లేదని అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారు. అధికారులు ఇప్పటికైనా పట్టించుకొని పాఠశాలలో వసతులు కల్పించాలని కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వం పాలనపై ప్రజల్లో హర్షంవ్యక్తమవుతోంది



ధర్మవరం//ప్రజాప్రతినిధి: న్యూస్ నాలుగేళ్లలో ఇంకా అభివృద్ధి చూస్తారన్న పరిటాల శ్రీరామ్ సమస్యలు తెలుసుకుంటూ సాగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం అమరావతి, పోలవరం ప్రాజెక్టులు సీఎం పూర్తి చేస్తారన్న శ్రీరామ్ శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 19వ డివిజన్ ఇందిరా నగర్ లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్తూ ఏడాది కాలంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీటిని అక్కడే ఉన్న సచివాలయ సిబ్బందికి తెలియజేసి పరిష్కరించాలని సూచించారు. చాలా చోట్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై హర్షం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోవడంపై శ్రీరామ్ స్పందించారు. వీటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి.. పథకాలు వచ్చేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తొలి ఏడాది పాలన పై అంతటా హర్షం వ్యక్తమవుతోందన్నారు. అలాగే సమస్యలను తెలుసుకునేందుకు తమకు ఇది మంచి అవకాశంగా భావిస్తున్నామన్నారు. గత ఐదేళ్ల విధ్వంసం తర్వాత రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం వేగం పుంజుకుందన్నారు. 2029లోపు అమరావతి పూర్తవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పై ప్రత్యేకంగా దృష్టి సారించారని.. ఆ ప్రాజెక్టు మరో రెండేళ్లలో పూర్తి చేస్తారన్నారు. నాలుగేళ్లలో ప్రజలు మరింత అభివృద్ధి చూస్తారని శ్రీరామ్ అన్నారు.

# ట్రాఫిక్ సమస్య తీరేదెన్నడో....?

**-మెయిన్‌రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు**
**-ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు ఎక్కువవుతుంది.**
**-ట్రాఫిక్ సమస్య ఉన్నప్పటికి ఏ ఒక్కరికి పట్టడంలేద అని ప్రజల ఆగ్రహం**
**-ప్రమాదం జరుగక ముందే అధికారులు స్పందించి రోడ్డు వెడల్పు చేయాలని.**



ఆమదాలవలస//ప్రజాప్రతినిధి: మెయిన్‌రోడ్డును ఆక్రమించి వ్యాపారులే ఆమదాలవలస నియో జకవర్గ కేంద్రంలో సరుబుజ్జిలి మండల లో ట్రాఫిక్ సమస్య రోజు రోజుకు ఎక్కువవుతోంది. దీంతో స్థానికులతోపాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బస్టాండులో బస్సులు, కార్లుతదితర వాహనాలు రోడ్డుపై అడ్డదిడ్డంగా వెళుతుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటోంది. తోపుడు బండ్ల వ్యాపారులు మెయిన్‌రోడ్డును ఆక్రమించి ఏర్పాటు చేసుకోవడంతో ట్రాఫిక్ సమస్యకు మరో కారణం ఉంటోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ కూరగాయల మార్కెట్ వ్యాపారులకు వెనక్కు పంపించి రోడ్డు విశాలంగా అయితే విగ్రహం పక్కనవైపు వరుసగా రోడ్డుకు వివిధ దుకాణాలు ఎదురుగా తోపుడు బండ్లు వెలిశాయి. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ట్రాఫిక్ సమస్య ఉన్నప్పటికి ఏ ఒక్కరికి పట్టడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజు రోజుకు రోడ్డును ఆక్రమిస్తున్నా అడిగేవారు లేరు. ప్రధాన రోడ్డుపై కొత్తూరు వైపు నుంచి నాన్‌స్టాఫ్ సర్వీసులు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు వైఎస్సార్ విగ్రహం వద్ద, మలుపులో పాలకొండ రోడ్డుకు వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడంలేదు. ఇక్కడ తోపుడుబండ్లు రోడ్డుపై అడ్డంగా ఉండడంతో డ్రైవర్లు వాహనాలను అతి జాగ్రత్తగా నడపాల్సి వస్తోంది. ఏమాత్రం పొరపాటు జరిగినా ప్రమాదం జరుగుతుందోనని బస్సు డ్రైవర్లు భయం భయంతో మలుపులో తిప్పుకుని వెళుతుంటారు. గత ఏడాది అదే ప్రాంతంలో ఆర్టీసీ బస్సు తోపుడుబండ్లవైపు బ్రేక్ ఫెయిల్ అయి దూసుకొచ్చిన ఘటనలో అక్కడున్న ద్విచక్ర వాహనాలు ధ్వంసమై లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. ప్రస్తుతం అధికారులు, ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆ ప్రాంతంలో చర్యలు తీసుకుని ప్రమాదం జరుగక ముందే రోడ్డు వెడల్పు చేయాలని ఆర్టీసీ బస్సుల డ్రైవర్లు, అదికారులు విన్నవించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఈ సమస్యను తెలియజేసినట్లుగా కార్మికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా వెంటనే చర్యలు తీసుకోవాలని మండలం వాసులు కోరుతున్నారు.

# కనీస సౌకర్యాలు లేని ప్రభుత్వ హాస్పిటల్

**-ముప్పై పడకల ఆసుపత్రి పేరుకే కనీస సౌకర్యాలు లేవు.**
**-రోగులు తాగడానికి కనీసం మంచి నీళ్ళు లేవు.**
**-పేరుకు ఆరుబాత్రూంలు ఏ ఒక్కటి కూడా రోగులకు అందుబాటులో లేదు..**





మనప్రజాప్రతినిధి//జనగామ నియోజకవర్గం : జనగామ నియోజకవర్గం,చేర్యాల పట్టణం లోని ప్రభుత్వ ఆస్పత్రినీ శుక్రవారం రోజున ఐద్వా (అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం) ప్రతినిధి బృందం ఆస్పత్రి సందర్శించి,రోగుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఈ సంధర్భంగా ఆస్పత్రి లోని వార్డు లు, మరుగుదొడ్ల ను,పరిశీలించారు,అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి అత్తిని శారద విలేఖరుల తో మాట్లాడుతూ,ముప్పై పడకల ఆసుపత్రి పేరుకే ఉన్నదని కనీస సౌకర్యాలు కూడా లేవని ఆమె ఆరోపించారు, రోగులు తాగడానికి కనీసం మంచి నీళ్ళు కూడా లేవని, పేరుకు మాత్రం ఆరు బాత్రూం లు ఉన్నాయని కానీ అందులో ఏ ఒక్కటి కూడా రోగులకు అందుబాటులో లేవని అన్నారు,



ఆస్పత్రి పరిసరాలలో ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం తో అపరిశుభ్రంగా ఉందన్నారు,ప్రభుత్వం, సంబధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆస్పత్రి లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేశారు,లేని యెడల ఐద్వా ఆద్వర్యంలో మహిళలను, ప్రజలను సమీకరించి ఉద్యమాలు చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఆస్పత్రి నీ సందర్శించిన వారిలో శారద తో పాటు జిల్లా కమిటి నాయకూరాళ్ళు కొంగరి వేంకట లక్ష్మి,గోగురు చెంద్రకళ, మంద శోభ,సార్లు జ్యోతి తదితరులు పాల్గొన్నారు